




# జాక్ పాట్

పన్యాల రంగనాథరావు

ఎంతటి వారికైనా రాత్రి సరిగా నిద్రపట్టడం లేదంటే, ఆ మనిషి ప్రధానంగా డబ్బుగురించి ఆలోచిస్తూఉండాలి కనీసం ఆలోచిస్తున్న విషయం డబ్బుకు సంబంధించినదై ఉండి తీరుతుంది. 'ఇన్‌సోమ్నియా'తో, బాధపడే వారిని ఒకసారి అడిగిచూడండి. వాళ్ళు ఏం చెప్పినా దానికి డబ్బుతో, ఎక్కడో ఒకచోట సంబంధం కనిపించి తీరుతుంది.

ఇది ప్రకాశరావు అనే ఒక వ్యక్తికి సంబంధించిన కథ. ప్రకాశరావుకి ఒక లక్ష రూపాయలు అర్జెంటుగా తన దగ్గర ఉంటే ఎంత బాగుండేది అనిపించింది. ఇలాంటి ఆలోచన ప్రకాశరావు తలలో, ఒక మెరుపల్లే మెరిసినప్పుడు రాత్రి పదకొండు గంటలో, కొద్దిగా ఉండాలి.

ప్రకాశరావు ఒంటరిగా తన గదిలో, పక్కమీద దొర్లుతూ, "అబ్బా ఏం ఉక్క!" అనుకొన్నాడు. ఎవరో, ఎండలు తగ్గు ముఖం పట్టాయన్నారు కాని అంతా ఉత్తది. 'అట్లా అనుకొంటే అదో తృప్తి.' పగటిపూట కాసిన ఎండ కాలూను నేటిరాత్రి పదకొండు దాటినా తగ్గలేదు. బెజవాడ, గుంటూరు ఎండలూ, విశాఖపట్నం ఉక్క, ఇలాంటివేమీ లేకుండా మున్నాళ్ళ అరవై రోజులూ హైదరాబాదులో, హాయిగా ఉంటుందని తన చిన్నతనంలో, ఎవరో, అనగా విని ఉన్నాడు ప్రకాశరావు. ఉత్తది. అన్ని చోట్లకు మల్లనే ఇక్కడకూడా వాతావరణ స్థితిగతులు ప్రపంచంతోపాటు రోజురోజుకి మారిపోతూనే ఉన్నై.

లక్షరూపాయలు కావలసింది ఒక్క ప్రకాశరావుకే కాదు. ఇచ్చే దాతయితే ఉంటే, వద్దనే యోధుడు ఎవడూ ఉండడు. కాని ప్రకాశరావు మట్టుకు,

"లక్ష రూపాయలకు పైన ఒక్క పయిసా పైపోకూడా-ఎందుకూ? అనవసరం. అనుకొనే మనిషి అనుకొన్నారు కూడాను."

ప్రకాశరావు హాబీకోసం ప్రయత్నాలు చేస్తున్నప్పుడు అతనితో కలిసి తరచూ తిరుగుతూఉండే ముగ్గురు నలుగురు మిత్రులు "మనమంతా కలిసి ఒక మంచి ప్రెస్సు పెట్టుకొంటే యెలా ఉంటుంది?" అన్నారు.

ఒకరు "దివ్యంగా వుంటుంది." అన్నారు.

వాళ్ళందరిలోనూ వయసులో రెండు మూడేళ్ళు పెద్దగా ఉండి, ఒకటిరెండు దెబ్బలు మొక్కలు తిన్నవాడల్లే కనిపిస్తున్నాడు మటుకు "ఏడిసినట్టుంటుంది." అన్నాడు.

"ఈ పాటాపాటి కథలు రాయమంటే ఏదో తంటాలు పడగలంకాని ప్రెస్సు పెడితే ధూపానిక్కూడా మిగలం." అని వ్యాఖ్యానించాడు ఇంకో సన్యాసి.

ప్రకాశరావు కథలూ గట్రారాయటం, అప్పుడు వ్యాసాలు రాయటం కాలేజీ రోజుల్లోనే అలవర్చుకొన్నాడు. అతను రాసూ ఉండే కథలను మెచ్చుకుంటూ ఉండేటందుకు అతనికో చెల్లెలున్నది. ఆ పిల్ల పేరు లక్ష్మి. దాన్ని కట్టుకున్నవాడు, ఆ పిల్లనుకాస్తా నెత్తిన్నోముంచి ఎటో లేచిపోయినాడు. ఆ పిల్ల పూర్తిగా మునిగిపోకముందే, కన్నకడుపు కావడం వల్ల, అమ్మా నాన్నా ఇంటికి తీసుకొని వచ్చేశారు. తన తండ్రిది అసలే స్కూలు మాస్టరు జీవితం. తల్లి కాలేజీ జీవితంలో ఉన్న తను. ఇల్లు పట్టిన చెల్లెలూ, ఇంకో ఇద్దరు తమ్ముళ్ళూ వీళ్ళందర్నీ పెట్టుకొని తన తండ్రి, గానుగెద్దులాగా జీవితాన్ని లాక్కురావడం తను చూస్తున్నది. చదువు పూర్తికాగానే తనకూడా ఏదో ఒకవిధంగా ఆదుకోకపోతే ఈ బండి ఇట్టేకాలం ముందుకు సాగదు.

ఒకరికింద గులాముగా ఉండి నౌకరీ చేయడమంటే ప్రకాశరావుకు మొదటి నుంచీ గిట్టేదికాదు. రాసే కథలకు ఏ పాతికో, పరకో ముట్టేది, వేణ్ణీళ్ళలో చన్నీళ్ళు. ఇంట్లోనే కూర్చొని పత్రికలకు రాసుకొంటూ ఆ వచ్చే దానితో, కాలక్షేపం చెయ్యలేమా అని మొదట్లో తనకు కలిగిన సందేహం కొద్దికాలంలోనే తీరిపోయింది ప్రకాశరావుకి. అసలు పత్రికలు ఒక కథకి కనీసం పందిస్తాయని విధిఉన్నారు ప్రకాశరావు. ఒక నెలలో ఎన్నికథలురాస్తే అన్నిసందలు. ఓపికవుండాలి కాలు మీద కాలువేసుకొంటే విశేషంగా కాలం వెళ్ళిపోతుంది. ఈ తెలుగుదేశంలో ఒక కథరాసే పాతిక్కూడా నోచుకోని దిక్కుమాలిన పరిస్థితి, తను ఏ అసల దేశంలోనో, పుట్టివుంటే నెలకు పది కథలైనా రాసి. కనీసం ఒక వెయ్యి కళ్ళచూసేవాడే ఏ సన్యాసి వెధవలతో కలిశాడో తన బావ-పోయినవాడు ఎట్లాగూపోయాడు-లక్ష్మికి ఈసారి అన్నివిధాలా తగినవాణ్ణి తీసుకొచ్చి మళ్ళీ పెళ్ళిచేసేవాడే. తన తమ్ముళ్ళిద్దరినీ పై చదువులలో ప్రవేశపెట్టి విదేశాలక్కూడా ఎందుకు పంపకూడదూ? గానుగెద్దు జీవితంలాంటి మాస్టరు పనికి స్వస్తి చెప్పించి ఈ ముసలికాలంలో కావలసిన విశ్రాంతికి అవకాశాలు కలిగించవచ్చు. అసలు ఒక దివ్యభవనాన్నే కట్టుకోవచ్చు.

ప్రకాశరావు అంతులేని ఇటువంటి ఆలోచనలు చేస్తున్నరోజులలోనే అతని కోసం ఒకపిల్ల తటస్థపడ్డది. ప్రకాశరావు తల్లి అన్నట్టు - "అంతా ఆ ఏడుకొండలవాడి మహిమ! వాడేది తలుచుకొంటే కాదు? ఈ ప్రకాశరావుగాడికి పెళ్ళిచేయించి చూదాం ఏం జరుగుతుందో అనుకుని వుండాలి-ఆ ఏడుకొండలవాడు జరిగేదేముంది! అసలే అంతంతమాత్రంగా ఆ ఇంట్లో పంపకాలవుతున్న తిండికి మరోనోరు ఎక్కువైంది.

"ఇట్లా ఎన్నాళ్ళూ? ఏదైనా ఉద్యోగం చూడరా నాయనా." అనేది తల్లి. ఈ మాట నిజానికి ఆమె చాలాసార్లు అన్నది.

> "'ప్రేమ' అనేదాంట్లో ఒకే ఒక సూత్రం ఉంది. అదే- నీవు ప్రేమించే వాళ్ళను సంతోష పెట్టడం.
>
> —హైవ్ లాల్

"డబ్బు సంపాదనకి ఉద్యోగాలే చెయ్యక్కర్లేదు, దానికి లక్షమార్గాలున్నాయి." అనేవాడు తను మొదట్లో. కాని రానురాను ఈ లక్షమార్గాలూ పూర్తిగా హరించిపోయి ఇక ఉద్యోగం తప్ప వేరే గత్యంతరంలేదేమో అన్న అనుమానం కలగసాగింది ప్రకాశరావుకి.

ఎంత దురదృష్టవంతుడికైనా ఎక్కడో ఒకచోట వెంట్రుక వాసి అదృష్టం ఉండి తీరుతుంది అది 'కేష్' చేసుకోవడంలోనేఉంది తెలివితేటా!

ప్రకాశరావుతోపాటు కాలేజీ జీవితం వెలిగించిన ఒక మిత్రుడు ఉన్నట్టుండి ప్రకాశరావుకి ఒక ఉత్తరం రాశాడు. ఆ మిత్రుడు హైదరాబాద్‌లో పనిచేస్తున్న కంపెనీలోనే, తాత్కాలికంగా ఒక ఖాళీ వచ్చింది.

ప్రకాశరావు రెండో ఆలోచన చెయ్యకుండా ఒక్కడే హైదరాబాదువచ్చి ఉద్యోగంలో ప్రవేశించాడు తనమిత్రుడు ఉంటున్న గదిలోనే తనూ మకాం పెట్టాడు. రెండుమూడు నెలలయినా తిరక్కుండానే తన ఉద్యోగం ఖాయమైంది కదా అని సంతోషిస్తున్న సమయంలో, ఆ మిత్రుడుకాస్తా వాళ్ళ బంధువుల ఇంటికి మారిపోయాడు. ఆ గదికి ఇవ్వవలసిన అద్దెఅంతా ఇప్పుడు తనే భరించుకోవలసి వస్తున్నది. ఇక్కడ తన ఖర్చుపోగా జీతంలో మిగులుతున్నది

20

హాళక్కి సంవత్సరం దాటవస్తున్నా. ఒక్క పైసాకూడా ఇంటికి పంపదం యెంత గింజాకున్నా సాధ్యపడదం లేదు.

'సంపాదించాలి.' దబ్బు సంపాదించి తీరాలి. దబ్బులేకుంటే పైసాక్కూడా దూరం దబ్బుంటేనే ప్రెస్సు. కథల పుస్తకాల అచ్చు: లక్ష్మికి మరో పెళ్ళి తమ్ముళ్ళ విదేశయాత్ర తన భార్య – పాపం ఆ పిల్ల ఇంతవరకు ఒక్క జరీ దైన చీరకూడా కట్టి ఎరగదు. అంతా కలిసి వుండదానికి ఒక మంచి ఇల్లు దబ్బుకావాలి దబ్బు


ఆ రోజు ఉదయం కంపెనీలో తనతో, పనిచేస్తున్నవాళ్ళు కొందరు అప్పుడప్పుడు చెప్పుకొంటున్న కబుర్లలో ప్రకాశరావుకి, కొన్ని వింతవింత మాటలు వినిపించాయి. ఈ మాటలు ఇది వరకూ వినిపించాయి. కాని ఇప్పుడవి చెవిలో దూసుకొనిపోవడం మొదలు పెట్టాయి, ఫోర్‌కాస్ట్-క్వెస్చెన్లా-ట్రెబిల్ ఈవెంట్-విన్-ప్లేస్-జాక్‌పాట్ కాంబినేషన్-ఋక్కీప్.

లంచ్ వేళలో, కాఫీ పుచ్చుకొంటు న్నప్పుడు ప్రకాశరావు దగ్గరలో నే ఉన్న వ్యక్తిని సమీపించి "ఏమండీ మీరు అనుకొంటున్న ఆ మాటలన్నింటికీ అర్థం ఏమిటి?" అని అడిగాడు

అవతలి వ్యక్తి మొదట కాసేపు తెల్లబోయి, తర్వాత ఓ చిరునవ్వు నవ్వి. "రేసెస్, మిస్టర్. రేసేస్" అదంతా రేసుల పరిభాష, మీరింకా పట్టుబడలేదు కాబోలు. ఏమైనా వేశారా?" అన్నాడు.

"ఎంత వెయ్యాల్సివుంటుందేమిటి?" అన్నాడు ప్రకాశరావు.

"ఎంతేమిటి సార్? ఎంతవరకూ మీరు వాడిపోదానికి సిద్ధపడితే అంతా వేయవచ్చు ఇప్పటికి రేసెస్ ప్రారంభించింది లగాయితు. నేను కడుతూనే ఉన్నా, చిన్న చిన్న మొత్తాల్లోనే అప్పుడే మూడువందలు హరీ. మీకే




మైనా సరదావుంటే చెప్పండి జాక్‌పాట్ వేద్దాం

"అంటే?"

"అయిదు రేసుల్లో ఏయే గుర్రాలు గెలుస్తాయో చెప్పుకోవాలి. అసలా గొడవంతా మీకెందుకు? నా కొదిలిపెట్టండి జాక్‌పాట్ టిక్కెట్లు అయిదు రూపాయలు సగంమీరూ సగం నేనూ. లక్ తగిలిందా సగంమీకి సగంనాది. ఏమంటారు?"

"చూదాంలెండి" అన్నాడు ప్రకాశరావు

రాత్రిగా నిద్రపట్టనప్పుడు ఇటువంటి ఆలోచనలకు అంతుఅంటూ ఉండదు. ఇంతంత దబ్బు తగలేయడమే కాకుండా రేసుండని పోయి, ఆ ఎందరో జనం ఎట్లా నెగ్గుతున్నారో అర్థంకాకుండా ఉన్నది అయితే జాక్‌పాట్ మీద లక్ష రూపాయలు నెగ్గితే ఈ యెండ ఒక లెక్కా? ఎయిర్ కండిషన్డు గదేకట్టించు కొని కూర్చోవచ్చు

ప్రకాశరావుకి ఈ ఆలోచన వచ్చే సరికి రాత్రి ఒంటిగంట దాటినట్లుంది ఎక్కడనుంచో చల్లనిగాలి వచ్చి అతని ముఖంమీదుగా జారిపోయింది. ఎడతెగని ఈ ఆలోచనలతో, అలసిఉన్న ప్రకాశరావుకి కొద్దిగా కునుకుపట్టింది.

కనుకు, పట్టింత సేపులేదు. తలుపు తెల్లవారిపట్టుయింది ఆ గది కోకిలంత వెలుగు ఇదివరకెన్నడూ రాలేదు. అసలు తను ఉంటున్న గదిలాకూడా లేదు. ఒక పెద్ద హాలల్లేఉంది. విశాలమైన రెండు పందిరి మంచాలు ఫోమ్ రబ్బరు పరుపులు ఒకవైపున పెద్ద టేబిలు టేబిలుమీద దొంతులు దొంతులుగా పత్రికలూ, పుస్తకాలూ బయట నుంచి యంత్రాలు పనిచేస్తున్న చప్పుడు, హఠాత్తుగా ఒక అమ్మాయి గదిలోకి ప్రవేశించి మంచంపై కూర్చున్న తనకు ఎదురుగావచ్చి నిలబడ్డది. ప్రకాశరావు విభ్రాంతుడైనాడు. ఆ పిల్ల ఎవరో కాదు. సాక్షాత్తూ తన భార్య ఈ వేళప్పుడు ఇక్కడికిలా వచ్చింది? పైగా నెత్తిమీద ఆ కుండ, "ఎప్పుడొచ్చావ్?" అన్నాడు ప్రకాశరావు.

"ఏమిటండీ మరీనూ." ఇక్కడేకదా వుంటున్నా"

"నెత్తిమీద ఆ కుండేమిటి?"

"పాలండీ–పాలు."

"పాలెందుకూ?"

"అమ్మడానికి."

"ఏమిటి నువ్వనేది?"

"అమ్మతానండీ – ఈ రోజుల్లో పాలెంక ఖరీదో తెలుసా? ఇట్లా రోజూ పాలు అమ్మనంటే ఒక బర్రెను కొనుక్కొనేటంత డబ్బు. అట్లా కొన్నాళ్ళకు మరికొన్ని బర్రెలు. పెద్దపాడి. మీరు పెద్ద బంగళా కట్టించిన దానికి కావలసినంత డబ్బు నాకు ఖరీదైన రెండు గద్వాల్ చీరలు మన లక్ష్మికిపెళ్ళి, మీ తమ్ముళ్ళిద్దరినీ ఫారిన్ పంపిద్దామను కొన్నారుగా? గిల్టు అక్షరాలతో, క్యాలికో బైండుతో మీ కథలూ, నవలలూ కవిత్వం ఒకేసారి పది సంపుటాల అచ్చు" అంటూ ఆ పిల్ల కిలకిలా నవ్వింది.

చూస్తూ ఉండగానే గదినిండా మేఘాలల్లే ఆవిర్లు కమ్మాయి. పంచకట్టూ, లాల్చీ వాడెవడో వచ్చి ప్రకాశరావుకు నమస్కారంచేశాడు. ప్రకాశరావు ప్రక్కనేవున్న చిన్న టేబిలుమీది సిగరెట్టు ముట్టించి పొగవదులుతూ "సిద్ధంగా వున్నావా?" అన్నాడు.

ఆ మనిషి పక్కనేవున్న మరో టేబిలుముందు కూర్చుని తెల్లకాగితాల దొంతు తనముందు సర్దుకొన్నాడు

"చెబుతా రాయి," అన్నాడు ప్రకాశరావు. ఎక్కడో దబేల్‌మని శబ్దం వినిపించింది తన భార్యలా కన్పించిన అమ్మాయి నెత్తిమీద కుండ కిందపడి పగిలింది. ఆ శబ్దంలో ఆ పిల్ల నవ్వు కలిసిపోయింది. ఆమె పరుగెత్తుకుంటూ వచ్చి అతన్ని గట్టిగా వాటేసుకుంది. గాఢంగా ముద్దుపెట్టుకుంది. ఈ గొడవలో ప్రకాశరావుకు హఠాత్తుగా మెలకువ వచ్చింది. తలకింద ఉండవలసిన దిండు గుండెలమీద ఉంది. తిరాచూస్తే అంతా ఇంకా చీకటిగానేవున్నది. కిటికీలోనుంచి చల్లనిగాలి వీస్తున్నది. అప్పటికి సుమారు తెల్లవారు ఝాము నాలుగయినట్లున్నది. ప్రకాశరావు ఒకసారి కళ్ళు నులుముకుని అర్థరహితంగా తనలోతాను నవ్వుకొని, దిండు మళ్ళీ తలకింద పెట్టుకొని పడుకొన్నాడు.

ఈసారి ప్రకాశరావుకు గాఢనిద్ర పట్టింది.

ప్రకాశరావు ఇంకా నిద్రలేవకముందే అంతకుముందు రోజున అతనితో రేసుల సంభాషణ సాగించిన మిత్రుడు ప్రత్యక్షమయ్యాడు.

"ఇవ్వాళ మీకూ నాకూ కలిపి మన కంపెనీవాళ్ళు సెలవిచ్చేశారు." అన్నాడా మిత్రుడు.

"ఏం కథ?" అన్నాడు ప్రకాశరావు మంచంమీద మళ్ళీ కూర్చుని, కళ్ళు నులుముకుంటూ.

"రేసుకు వేళవుతున్నది. మనమింకా కంపెనీకెళ్ళి సెలవు చీటీలు పారేసి పోవాలి." అన్నాడామిత్రుడు.

"ఇవ్వాళ్టికి నన్ను క్షమించి వదిలేయండి. రేసుకు రావడానికి నేను సిద్ధంగాలేను." అన్నాడు ప్రకాశరావు నసుగుతూ. అతని మిత్రుడు ఒక్క క్షణం ఆశ్చర్యపోయాడు.

"అదేమిటి సార్? నిన్నకూడ అనుకున్నాం కదా" సగం మీది సగంనాది అని? ఇవ్వాళ మనం జాక్‌పాట్ మీద వేసి తీరవలసిందే. పెట్టుబడి నేనుపెడతా లెండి – తర్వాత ఇద్దురుగాని. చెరో రెండున్నరేగా?" అన్నాడామిత్రుడు

మలక్‌పేటలోని కొత్తగా కట్టిన రేస్‌కోర్సు అంతా మహా కోలాహలంగా ఉన్నది ప్రకాశరావూ అతనిమిత్రుడూ జనాన్ని తోసుకొని అటూఇటూ తిరిగారు. ప్రకాశరావు మిత్రుడు, ప్రకాశరావు పేరుమీదనే డబ్బుచెల్లించి, జాక్‌పాట్ టిక్కెట్టు తీసుకొన్నాడు.

"ఎందుకైనా మంచిది. మీరు నాకు రెండున్నర బాకీన్నండీ ఏదీ? – అని ప్రకాశరావుని హెచ్చరించాడు"

ఎండ అంతకంతకీ తీక్షణం అవుతున్నది.

ఎవరు ఏం మాట్లాడుతున్నదీ వినిపించనంత కోలాహలంగా వున్నది

ప్రకాశరావూ, అతనిమిత్రుడూ స్టేడియమ్‌లో, కిటకిట లాడుతున్న జనంతో పాటు ఒకవైపున నిలబడ అందరి లాగానే గుర్రాలకోసం ఎదురు చూస్తున్నారు.

రేసులు ప్రారంభమైనై.

ప్రకాశరావు గుండెలో గుర్రాల పరుగు అప్పుడే ప్రారంభమైంది.

గుర్రాల డెక్కల చప్పుడు పెద్ద మోతగా వినిపిస్తున్నాయి.

ప్రకాశరావుకి చెమటలు పట్టినై.

అతని కళ్ళఎదుట గుర్రాలన్నీ కలిసి గంటలకొద్ది భరతనాట్యం చేస్తున్నట్టు కన్పించసాగినై

"ఈ దెబ్బతో నీదశ తిరిగిందోయ్" అంటూ ఎవరో వెన్నుమీద చెయ్యి చరిచారు.

వెనక తిరిగిచూస్తే ఆ జనంలో ఎవరో తెలియడంలేదు.

ప్రకాశరావు మిత్రుడు అరుస్తున్నాడు. చప్పట్లు కొడుతున్నాడు ఎగురుతున్నాడు.

ఒక్కక్షణం ప్రకాశరావుకి కళ్ళు బైర్లు కమ్మినట్లనిపించింది.

ఎవరో కేక పెట్టారు.

ఎవరోకాదు తన మిత్రుడే

"గెల్చేశాం బ్రదర్-గెల్చేశాం మన గుర్రాలే గెల్చినయ్"

కొట్టేశాం. బ్రదర్ జాక్‌పాట్ కొట్టేశాం. అంటూ పొలికేక పెట్టి, అతి వెర్రిగానవ్వి ప్రకాశరావు రెండు భుజాలు పట్టుకొని ఊపేశాడు

"నిజంగా?" ఈ మాట ప్రకారం నోటివెంట వినీ వినపడకుండా బయట పడింది అది బహుశా అతనిమిత్రుడు ఒక్కడికే వినపడిఉండాలి

"నిజమేనయ్యా. మహానుభావా." నిజమే ఏమిటా వెర్రిచూపు నవ నవ లక్షలయ్యా లక్షలు." అంటూ అతను ప్రకాశరావు భుజాలను మళ్ళీ కుదిపాడు. ప్రకాశరావు మొదలు నరికిన చెట్టులా కిందకు పడిపోయాడు తనకేం జరిగిందో తన మిత్రుడితో చెప్పడానికి, ప్రకాశరావు మరిలేడుగాని, అతని కళ్ళలోవెర్రి చూపుమటుకు మిగిలింది. ★